# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, జూన్, 2017 ₹30

ISSN 2454-4329

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**
*- Dhammapada*

**సంపుటి 28** **జూన్** **సంచిక 6**

ప్రధాన సంపాదకుడు
*చెన్నూరు ఆంజనేయ రెడ్డి*

సంపాదకుడు
*వల్లభనేని అశ్వినీకుమార్*

సహాయ సంపాదకుడు
*కాండ్రేగుల నాగేశ్వరరావు*

సహకార సంపాదకులు
*డా. వోలేటి పార్వతీశం*
*కరుటూరి విజయ్ చౌదరి*

సాంకేతిక సహాయకులు
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుర్రముద్దీన్ జీ షాన్,
వేముల రాణి

*సంస్థాపక సంపాదకులు*
రవీంద్రనాథ్ ఆలపాటి

*Printed & Published by*
**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536. Cell : 994 951 6567
E-mail : misimi90monthly@gmail.com
misimi_monthly@yahoo.in
www.misimimonthly.com
**e-magazine : www.kinige.com/misimi**
**facebook.com/misimimaasapathrika**
**https://twitter.com/MISIMIMONTHLY**

ప్రతి : ₹ 30/- సంవత్సరానికి : ₹ 360/-
విదేశాలకు ప్రతి : $ 3.00 సంవత్సరానికి : $ 36.00 (by Air Mail)

LIBRARY OF CONGRESS

**LCCN**
**91-903060**

INTERNATIONAL STANDARD SERIAL NUMBER INTERNATIONAL CENTRE
**ISSN 2454-4329**

YouTube **: Silver jubilee celebrations of MISIMI Telugu Monthly**


## ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........................................ 5

స్త్రీవాద భారతం ........................................ 7
*- ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు*

మణిపురి నృత్యాలు పుట్టుక - వికాసం .................... 12
*- ఎం. చంద్రసింగ్ పండిట్ అచౌబా*

పిరమిడ్లది ఏ మతం? ........................................ 21
*- డా. నరిసెట్టి ఇన్నయ్య*

బహుముఖ ప్రజ్ఞాశాలి -
పురాణం సుబ్రహ్మణ్య శర్మ .................................... 26
*- ప్రొ. రావినూతల సత్యనారాయణ*

నక్కలజాతి : ఒక పరిచయం ................................ 35
*- డా. పిన్ని చక్రపాణి*

హల్దర్‌నాగ్ కావ్యాంజలి ........................................ 46
*- మహీధర రామశాస్త్రి*

ఎడిటర్స్ డైరీ ........................................ 52

ఆయన కవితల్లజాడు ........................................ 54
*- డా. వోలేటి పార్వతీశం*

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ................................ 59
*- డా. దేవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి*

నేను మార్క్సిస్టును కాను ........................................ 64
*- ముక్తవరం పార్థసారథి*

మార్పు చెందగల - మానసిక స్థాయిలు ................. 70
*- జె.శ్రీ.*

ప్రపంచ చరిత్ర - ప్రత్యక్ష సాక్షులు - 7 ................. 72
*- ము.పా.సా. - ఎ.కె.*

పునఃజన్మ ప్రదాత - ఎరుకల "మంత్రసాని" ............ 77
*- బొజ్జగాని భీమమ్మ*

మన ప్రాచీన - అమరావతీ వైభవం ...................... 82
*- వి. స్వరాజ్యలక్ష్మి*

కళలు - ప్రచురణలు ........................................ 87
*- ఎస్.వి. రామారావు*

తెలుగు సినిమాపై పసిడి తెర ................................ 93
*- కాండ్రేగుల నాగేశ్వరరావు*


| | | | |
|---|---|---|---|
| *ముఖచిత్రం* | : | రాజకుమారి | దక్షిణ చైనా చిత్రకారులు |
| *రెండవ అట్ట* | : | రాచవధువు | |
| *మూడవ అట్ట* | : | ప్రకృతి గీతం | |
| *నాల్గవ అట్ట* | : | వేణునాదం | |

*వివరాలు : 50 వ పుటలో...*

అట్టతో కలిపి 100 పుటలు

# స్త్రీవాద భారతం

*– తంగిరాల వెంకట సుబ్బారావు*

భారతీయ సంస్కృతికి మూలం వేదాలు. 'వేదం' అంటే 'జ్ఞానం' అని అర్థం. వేదాలలోని చివరి భాగాలకు 'వేదాంతాలు' అని పేరు. వీటినే 'ఉపనిషత్తులు' అని కూడా అంటారు. 'ఉపనిషత్తు' అంటే 'ఆత్మజ్ఞానం' అని అర్థం. 'జ్ఞానం' అన్నా ఆత్మజ్ఞానమే. మోక్షాన్ని పొందటానికి ఆత్మజ్ఞానం సంపాదించాలి. "జగన్మిథ్య – బ్రహ్మసత్యమ్" అని తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం.

మోక్షానికి మూడు మార్గాలున్నాయి: కర్మమార్గం – జ్ఞానమార్గం – భక్తిమార్గం. ఈ మూడు మార్గాలూ వేదాలలో ఉన్నాయి. అంతే కాకుండా, ఈ ప్రపంచంలోని మానవులందరూ సుఖంగా బ్రతకడానికి ఎన్నో మంచి విషయాలు సూక్తులుగా, శాంతిమంత్రాలుగా, వేదాలలోను, ఉపనిషత్తులలోను చెప్పారు మన వేద ఋషులు. "సత్యం వద" (సత్యాన్ని పలుకు) – "ధర్మం చర" (ధర్మాన్ని ఆచరించు) – "అహింసా పరమోధర్మః" (అహింసయే పరమధర్మము) – "లోకాస్సమస్తాస్సుఖినో భవంతు!" (సమస్త లోకాలూ సుఖంగా ఉండుగాక!) "మాతృదేవోభవ" – "పితృదేవోభవ" – "ఆచార్య దేవోభవ" – "అతిథి దేవోభవ" (తల్లిదండ్రులను, గురువును, అతిథిని దైవసమానులుగా భావింపుము) మొదలైనవన్నీ అటువంటివే.

అయితే, ఈ వేదాలలో ఉండే జ్ఞానం, ఆత్మజ్ఞానం, పరతత్త్వచింతన – బ్రహ్మజిజ్ఞాస మొదలైనవన్నీ సామాన్యమానవులకు అర్థంకావు. అందువల్ల వేదసారమంతా అందరికీ అర్థమయ్యే రీతిలో వాల్మీకి రామాయణాన్ని, వ్యాసుడు భారతాన్ని, భాగవతాన్ని రచించారు. "వేదాల చేత తెలియబడే పురుషోత్తముడే దశరథ పుత్రుడైన రాముడుగా జన్మించాడు. సాక్షాత్తు వేదమే వాల్మీకి రామాయణంగా పరిణమించింది" – అన్నారు మన పెద్దలు:

*శ్లో "వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే ।*
*వేదః ప్రాచేతసాదాసీత్ సాక్షాద్రామాయణాత్మనా" ॥*

మహాభారతానికి, భాగవతానికి "పంచమవేద" మనే పేరు ప్రసిద్ధంగా ఉంది. "నన్నయభట్టు తెనుంగునన్ మహాభారత సంహితా రచన బంధురుఁడయ్యె జగద్ధితంబుగన్" – నన్నయభట్టు తెలుగుభాషలో, లోకానికి శ్రేయస్సు కలిగేటట్లుగా, మహాభారతం అనే వేదాన్ని రచించటంలో ఒప్పిదమైనవాడు అయినాడు (నన్నయ భారతము, ఆది 1–26). "పారాశర్యుని కృతియయి భారతమనుపేరఁబరఁగు పంచమవేదం బారాధ్యము జనులకు" – పరాశరుని కుమారుడయిన వ్యాసుని రచనయై, భారతమనే పేరుతో ప్రసిద్ధమైన పంచమవేదం ప్రజలకు ఆరాధించ దగింది – (తిక్కన భారతము, విరాట 1–17). భాగవతాన్ని 'వేదమనే కల్పవృక్షంనుండి జారిపడిన పండు'గా అభివర్ణించారు పోతనగారు. రామాయణం కుటుంబ కథ, మహాభారతం సమాజకథ, భాగవతం ఆత్మకథ.

రామాయణ మహాభారతాలు సంస్కృతంనుండి సమస్త భారతీయ భాషలలోకి ప్రవేశించాయి. రకరకాల సాహిత్య ప్రక్రియల ద్వారా సామాన్య మానవుల హృదయాలలో ప్రవేశించి, వారిని నిత్యమూ ప్రభావితం చేస్తున్నాయి. నీతి నియమాలు తప్పకుండా కాపాడుతున్నాయి. పూర్వం బొమ్మలాటలు, తోలుబొమ్మలాటలు, నాటకాలు, యక్షగానాలు, తరువాతి

కాలంలో సినిమాలు, రేడియోనాటకాలు, ప్రసంగాలు, ఆధునిక కాలంలో టి.వి. ప్రసారాలు, పండితుల ప్రవచనాలు – ఇలా ఎన్నో విధాలుగా భారతీయులను ఉత్తేజితులను చేస్తున్నాయి. నాగరికత పెరిగినకొద్దీ ప్రసారమాధ్యమాలు అభివృద్ధి చెందిన కొద్దీ, ఈ యితిహాసాల ప్రభావం మరింతగా పెరిగిపోతోంది. ఇది మిక్కిలి ఆశ్చర్యకరమైన విషయం!

రామాయణ మహాభారతాలు కేవలం భారతీయులకు సంబంధించినవి మాత్రమే కాదు; ప్రపంచంలోని సమస్త మానవకోటికీ సంబంధించినవి. రామాయణం స్త్రీ సంబంధంగా జరిగిన మహాయుద్ధం; మహాభారతం భూమికోసం జరిగిన మహాయుద్ధం. "నెలత–నేల" కారణాలుగా జరిగినవే ప్రపచంలోని సమస్త కథలూ. ఈ రెండు కథలనూ తప్పించిన కథలు ప్రపంచంలో ఏ భాషలోనూ లేవని చెప్పవచ్చును. ఇవి ఇతర ప్రపంచ భాషలలోకి అనువదించబడి, ఆయాదేశాలలో ప్రాచుర్యాన్ని పొందాయి. రష్యాలోని మాస్కోలో ఎన్నో ఏండ్లుగా తరతరాలుగా రామాయణ నాటకం ప్రదర్శింపబడుతోంది. పీటర్ బ్రూక్స్' అనే ఫ్రెంచి నాటక దర్శకుడు ఇండియాకు వచ్చి, సంస్కృతం నేర్చుకొని, మహాభారతాన్ని బాగా అధ్యయనం చేసి, 9 గంటల సుదీర్ఘ నాటకంగా రచించి, తరువాత ఆఫ్రికా ఖండానికి వెళ్ళి, అక్కడ కొందరు బలాఢ్యులైన, బాగా ఎత్తరులైన నీగ్రోలను నటులుగా ఎన్నికచేసికొని, వారికి ఆంగ్లభాష నేర్పి, వారిచేత ఆ నాటకాన్ని అమెరికాలో ప్రతిదినమూ ప్రదర్శిస్తే, అది ఒక సంవత్సరంపాటు ఆడింది! ఇది ఇటీవల జరిగిన సత్యం! ఈ నాటకంలో మల్లికా సారభాయ్ ద్రౌపదిగాను, Miriam Goldschmidt కుంతిగాను నటించారు. తరువాత ఈ నాటకం ప్రపంచంలోని వివిధ దేశాలలో ప్రదర్శింపబడింది. పిమ్మట దీనిని టెలివిజన్ కోసం 6 గంటలకు కుదించారు. ప్రముఖ ఆంగ్ల నాటక రచయిత జార్జ్ బెర్నాడ్ షా మన మహాభారతాన్ని చదివి: "ఇది జరిగిఉంటే గొప్పది. జరగకుండా ఊహించి రాస్తే ఇంకా గొప్పది!" అన్నాడట. వివిధ భారతీయ భాషలలోని కవులు రామాయణ మహాభారతాల వలన ఈ నాటికీ ప్రభావితులవుతూనే ఉన్నారు. ఈ యితిహాసాలను ఆధునిక కాలానికి అన్వయించి నూతనంగా ఆవిష్కరిస్తూనే ఉన్నారు. అటువంటి వారిలో ప్రముఖ రాజకీయ నాయకుడు, ప్రసిద్ధ కన్నడ సాహిత్యవేత్త అయిన మాన్యమిత్రులు డా. ఎం. వీరప్పమొయిలిగారు ప్రముఖులు. వీరు ఇంతకుముందు రామాయణంలో లక్ష్మణుని కేంద్రబిందువుగా చేసికొని, దేశంలోని వర్తమాన రాజకీయాలకు అన్వయిస్తూ "శ్రీరామాయణ మహాన్వేషణం" రచించారు. ఇప్పుడు ద్రౌపదిని కేంద్ర బిందువుగా చేసికొని "యాజ్ఞసేనీ శ్రీకేశ పరిక్రమణం" ("సిరిముడి పరిక్రమణ") అనే పేరుతో మహాభారతాన్ని నూతనంగా విశ్లేషించారు. ఈనాడు దేశంలో స్త్రీలపై జరుగుచున్న అత్యాచారాలు, హత్యలు, యాసిడ్ దాడులు, గృహహింస, వరకట్నపు వేధింపులు – మొదలైనవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రాచీన భారతాన్ని పునర్నిర్మించారు. దీనిలో ద్రౌపదీపాత్రచిత్రణకు ఆధునిక భారతస్త్రీ దైన్యస్థితియే నేపథ్యం. ద్రౌపది పాత్ర ఆధారంగా మొయిలిగారు నేటి స్త్రీల విముక్తిని సూచిస్తున్నారు. (పరిక్రమణం = పరిక్రమం = స్వేచ్ఛగా విలాసంగా సంచరించుట.) పురుషాధిపత్యంలో బంధింపబడిన ఆధునిక స్త్రీ భవిష్యత్తులో స్వేచ్ఛగా విహరించాలి – అని ఈ కావ్యం ధ్వనిస్తోంది. ఈ మహాభారత పునర్నిర్మాణానికి కన్నడ సాహిత్యంలో ఒక చరిత్ర వుంది. క్రీ.శ. 10వ శతాబ్దిలోనే పంపమహాకవి అర్జునుని కథానాయకునిగా చేసికొని "విక్రమార్జున విజయం" రచించాడు. తరువాత రన్నకవి భీముని కథానాయకునిగా చేసికొని "గదాయుద్ధం" కావ్యాన్ని నిర్మించాడు. పిమ్మట కుమారవ్యాసుడు శ్రీకృష్ణుని ప్రధానపాత్రగా చేసికొని మహాభారతాన్ని రచించాడు. ఈ సంప్రదాయాన్నే మొయిలిగారు కొనసాగించారని భావించవచ్చును. 1980 ప్రాంతంలో ప్రముఖ మలయాళ కవి, జ్ఞానపీఠ బహుమతి గ్రహీత శ్రీవాసుదేవనాయర్‌గారు భీముని పాత్రను ప్రధానంగా చేసికొని "కొత్తమలుపు" అనే పేరుతో మహాభారతాన్ని పెద్ద నవలగా రచించారు. దీనికి మలయాళంలో ఎంతో పేరు వచ్చింది. దీనిని త్వరలో

హాలీవుడ్ శైలిలో నభూతో నభవిష్యతిగా పెద్ద సినిమాగా తీయబోతున్నారు. దీనిలో భారతదేశంలోని ప్రముఖ చలనచిత్ర నటులందరూ నటిస్తున్నారు. ఇది ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం మొదలైన ప్రధాన భారతీయ భాషలన్నింటిలోనూ నిర్మితమవుతోంది. ఈ సినిమా వెయ్యికోట్ల ప్రాజెక్టు. ఇటీవల శ్రీమతి మాధవి యస్. మహాదేవన్‌గారు కుంతీదేవిని ప్రధాన పాత్రగా చేసికొని "కౌంతేయులు" ("The Kaunteyas") అన్న పేరుతో ఆంగ్లంలో మహాభారతాన్ని పునర్నిర్మించారు. (చూ. ది హిందు, మార్చి 21, 2017).

(1) శ్రీ మొయిలిగారు "శ్రీకేశ పరిక్రమణం" కథ అంతా ద్రౌపదీదేవి స్వగతంగా చెప్పడం మరొక విశేషం. ఇలా చెప్పడంలో ఒక చిన్న అసౌకర్యం ఉంది. యుద్ధఘట్టాలను మొయిలిగారు వివరంగా వర్ణించలేదు. కారణం, ద్రౌపది, యుద్ధాన్ని గురించి అందరూ చెప్పుకుంటూ ఉంటే వినడమే కాని, స్వయంగా చూడలేదు కదా! స్వగతంలో ఎలా చెప్పగలదు? అందువల్ల వదిలివేసి ఉంటారు. దీనికి ఇంకో కారణం కూడా ఉంది. మొయిలిగారు "హింస లేనట్టి ఘన మానవీయత వెలుగుగాత!" అనే ధ్యేయంతో ఈ కావ్యాన్ని రచించారు. అందువల్ల యుద్ధవర్ణనలు చేయలేదు. యుద్ధ సంఘటనల ప్రసక్తి మాత్రం అక్కడక్కడ కొద్దిగా వస్తుంది.

(2) భారత కథలో చాలా మార్పులు చేశారు మొయిలిగారు. మూలభారతంలో (అంటే వ్యాస భారతంలో) ద్రుపదుడు ద్రోణుని చంపే కొడుకు, అర్జునుని పెండ్లాడే కూతురు కావాలని యజ్ఞం చేస్తాడు. ఫలితంగా ఆ యజ్ఞకుండంలోనుండి ధృష్టద్యుమ్నుడు, ద్రౌపది పుడతారు. కాని మొయిలిగారు ద్రౌపది మొదట శ్రీకృష్ణుని ప్రేమించినట్లుగాను, ద్రుపదుడు కూడా తన కూతురును పెండ్లాడుమని శ్రీకృష్ణుని కోరినట్లుగాను వ్రాశారు. దీనిని తెలుగు పాఠకులు అంగీకరించడం కష్టం. ఎందుకంటే, తిక్కన భారతంలో ద్రౌపది శ్రీకృష్ణునితో "నీవు సుభద్ర కంటె కడు నెయ్యము గారవముం దలిర్ప సంభావన సేయుదు నన్ను" అని అంటుంది. కృష్ణుడు ఎప్పుడూ ద్రౌపదిని తన సొంత చెల్లెలు సుభద్ర కన్న ఎక్కువగా చూసుకున్నాడు. అయితే కన్నడ విమర్శకులు మొయిలిగారు చిత్రించిన ద్రౌపదీకృష్ణుల ప్రేమను ''అద్వైతప్రేమ''గా వ్యాఖ్యానించారు.

(3) ద్రౌపది పెండ్లి అయిన తరువాత ఒక్కొక్క రాత్రి ఒక్కొక్క భర్తతో గడిపి, వారి మనస్తత్త్వాన్ని బాగా అర్థం చేసికొని, దానికి అనుగుణంగా తాను మసలుకొంటూ, పాండవులందరికీ ప్రాణసమానంగా మారుతుంది. ఈ అన్యోన్య దాంపత్యాన్ని చూచిన సత్యభామ భర్తను వశంచేసుకొనే రహస్యం చెప్పుమని అరణ్యపర్వంలో ద్రౌపదిని అడుగుతుంది. ద్రౌపది తన భర్తల మనస్తత్త్వాలను పరిశీలించడం మొయిలిగారు చేసిన అపూర్వ కల్పన.

(4) మహాభారతంలో కర్ణుని జన్మరహస్యం తెలిసినది ముగ్గురికి మాత్రమే! తల్లి కుంతి, తాత భీష్ముడు, శ్రీకృష్ణుడు. తరువాత తండ్రి సూర్యుని ద్వారాను కుంతీ కృష్ణుల ద్వారాను కర్ణునికి తెలుస్తుంది. కర్ణుణ్ణి సమస్త భూమండలానికీ చక్రవర్తిని చేస్తానని శ్రీకృష్ణుడు చెప్పినా కర్ణుడు చలించకపోవడం, దుర్యోధనుని విడిచి రాకపోవడం ఆ పాత్రలోని గొప్పతనం. మొయిలిగారు కుంతి ద్వారా కర్ణుని జన్మరహస్యం ద్రౌపదికి తెలిసినట్లుగాను, ఆమె అతని యెడల ఎంతో గౌరవాభిమానాలు ప్రదర్శించినట్లుగాను, పాము కరిచినప్పుడు అతనిని రక్షించినట్లుగాను వర్ణించారు. దీనికి అనుగుణంగా కొన్ని సంఘటనలు సృష్టించి, కర్ణుడు కూడా ద్రౌపదిని ఆదరించినట్లుగాను, గంగానది వరదలో కొట్టుకొని పోతున్నఆమెను రక్షించినట్లుగాను చెప్పారు. నిజానికి మూలకథలో ద్రౌపదీవస్త్రాపహరణ సంఘటనకు కర్ణుడే ముఖ్యకారకుడు. నిండుసభలో ద్రౌపదిని నోటికివచ్చినట్లు మాట్లాడినవాడు కర్ణుడు. (తరువాత కృష్ణుని సమక్షంలో పశ్చాత్తాపపడటం వేరే విషయం.) కర్ణుని పాత్రలో ఉన్న ఈ నల్లని మచ్చలన్నీ తొలగించి వేశారు మొయిలిగారు. మొయిలిగారి కర్ణపాత్ర చిత్రణ చూస్తే, కర్ణుడు 'దుష్టచతుష్టయం' (దుర్యోధన

–దుశ్శాసన–కర్ణ–శకునుల)లో ఒకడని పాఠకులు నమ్మరు. అంత ఉదాత్తంగా కర్ణుని పాత్రను తిరిగి సృష్టించారు మొయిలిగారు. దీనికి ప్రధాన కారణం ప్రాచీన కన్నడ సాహిత్యంలో పంపమొదలైన జైనకవులు రామాయణ మహాభారతాలలో చేసిన మార్పులు. ఈ ప్రభావం మొయిలిగారిపై ఉన్నది. తెలుగువారికి ఇటువంటి జైనసంప్రదాయం లేదు కాబట్టి, ఈ మార్పులు వారికి కొంచెం ఇబ్బందిగా ఉండే అవకాశం ఉన్నది. ఇతర పాండవులవలెనే కర్ణుడు కూడా దైవాంశ సంభూతుడే, సందేహం లేదు. కాని మధ్యలో ఇతనిలో నరకాసురాంశ ప్రవేశించింది. అందువల్ల దుష్టచతుష్టయంలో ఒకడై కొన్ని చెడ్డపనులు కూడా చేశాడు. వీటి నన్నింటినీ తీసివేశారు మొయిలిగారు. అందుకే సభాపర్వంలో వీరి కర్ణుడు మౌనంగా వుండిపోతాడు. దుర్యోధనుడు, దుశ్శాసనుడు మాత్రం ద్రౌపదిని నోటికి వచ్చినట్లు దూషిస్తారు. మూలభారతంలో కర్ణుడు: “ఈమె పంచభర్తృకి. ఏకవస్త్ర అయితేనేమి? వివస్త్ర అయితే నేమి?” అని ఆమెను వివస్త్రను చేయుమని దుర్యోధనునకు పరోక్షంగా సూచించాడు. ఈ విషయాలన్నీ విస్మరించారు మొయిలిగారు.

(5) వ్యాసభారతంలోను, కవిత్రయ భారతంలోను అభిమన్యుని మరణానికి కూడా ముఖ్యకారకుడు కర్ణుడే! అభిమన్యుని ధాటికి తట్టుకోలేక, కౌరవవీరులందరూ సైన్యాధ్యక్షుడైన ద్రోణుని సలహాను అడుగుతారు. “అభిమన్యుని చేతిలో విల్లు ఉన్నంత కాలం అతనిని ఎవరూ జయించలేరు. అతని ముందు ఎవరూ నిలబడలేరు. అందువల్ల వెనుక మాటుగా వెళ్ళి అతని విల్లు విరగ్గొట్టాలి. ఆ పని నేను చేయను. మీలో ఎవరు చేస్తారో చేయండి” అని ద్రోణుడు అంటే, కర్ణుడు వెనుకకు పారిపోతున్నట్టుగా నటించి, వెనుకవైపునుండి అభిమన్యుని చేతిలో ఉన్న విల్లును ఖండిస్తాడు. ఇది జరిగిన సత్యం. దీనిని మొయిలిగారు మార్చివేసి, ఈ దుశ్చర్యను సైంధవుడు చేసినట్లుగా చెప్పారు. పంప మహాకవి అడుగుజాడలలో వెళ్ళదలచిన మొయిలిగారు కర్ణుని పాత్రను ఉన్నతీకరించడం కోసం ఇలా చేశారు.

(6) ఈ కావ్యంలో భారత కథాకథనం కొన్నిచోట్ల తారుమారయింది. దుశ్శాసనవధ కర్ణపర్వంలో కర్ణుని కళ్ళఎదుటనే భీముడు చేశాడు. కౌరవవీరులందరికీ చెప్పి మరీ చేశాడు. తరువాత కర్ణవధ, శల్యవధ, దుర్యోధనుని ఊరుభంగము, పిమ్మట అశ్వత్థామ ధృష్టద్యుమ్నుని ఉప పాండవులను చంపుట, అశ్వత్థామ గర్వభంగము – ఇదీ కథాక్రమం. మొయిలిగారు దుశ్శాసనవధ 18వ దినమునాడు జరిగినట్లుగా వర్ణించారు. వెంటనే కర్ణవధ కాకుండా ఊరుభంగం చెప్పారు. కావ్యవస్తువు కాబట్టి దుశ్శాసనవధ విపులంగా చిత్రించారు. భీముడు దుశ్శాసనుని రక్తంతో ద్రౌపది కేశపాశాలను తడిపి, వాడి దవడ పండ్లను చిక్కట్టుగా చేసికొని, ఆమె తలదువ్వినట్లుగా వర్ణించారు. ఈ వర్ణనంతా పంపభారతం నుండి గ్రహించారు. పంప అచ్చం ఇలాగే వర్ణించాడు.

(7) భీష్మపర్వంలో వచ్చే భగవద్గీతను మొయిలిగారు రెండు ప్రస్థానాలలో మిక్కిలి విపులంగా వర్ణించారు. వేదాల సారం ఉపనిషత్తులు. ఉపనిషత్తుల సారం భగవద్గీత. కృష్ణుడు చేసిన గీతాబోధ మొయిలిగారికి చాలా ఇష్టమని దీనినిబట్టి తెలుస్తోంది. యుద్ధవర్ణనలను బాగా తగ్గించి, భగవద్గీతను పెంచి వ్రాయడంలో మొయిలిగారి ఉద్దేశం తాత్త్వికాంశాలపై వారికిగల మక్కువ మనకు స్పష్టమవుతోంది. ఈ కవి పూర్తిగా శాంతి కాముకుడు. ఈయన



టి.వి. భారతంలో - కుంతి, గాంధారి

దృష్టిలో భారతసారం, భారత ప్రబోధం వేరుగా ఉన్నాయి: "..... వర్ణసంకర వృథ కథ /కాదు భారతము, సమతయు, మమత, సర్వసో/ దరతయున్, మానవత చాటు సచ్చరిత యిది."

(8) చివరి ప్రస్థానంలో ద్రౌపది తనను సీతతో పోల్చుకొని, ఆమె కన్న తానే ఎక్కువ కష్టాలు పడ్డానని చెప్పడం ఎంతో సమంజసంగా ఉంది. రామాయణ మహాభారతాలను రెండింటినీ ఆధునిక కాలానుగుణంగా పునర్నిర్మించిన మొయిలిగారు, సీతాద్రౌపదులను పోల్చిచూడటంలో ఆయనలోని తులనాత్మక పరిశీలనా దృష్టి వ్యక్తమవుతోంది.

(9) "పురుష రూపి కృష్ణుడు. ప్రకృతి రూపిణి కృష్ణ (ద్రౌపది). పురుష ప్రకృతులు రెండూ లోక నీతి మర్మము" అని నిరూపించడానికి మొయిలిగారు ఈ మహాకావ్యాన్ని నిర్మించారు.

(10) దుర్యోధనుని భార్యపేరు "భానుమతి" అని వేణీసంహార నాటకాన్నిబట్టి తెలుస్తోంది. ఈ పేరును మొయిలిగారు స్వీకరించారు. అంతేకాదు, కర్ణుని భార్యపేరు "వైశాలి" అని ఒక కల్పన చేశారు. అసలు, భట్టనారాయణుని వేణీసంహార నాటకాన్నిబట్టే మొయిలిగారికి ఈ మహాకావ్యాన్ని రచించాలనే ఆలోచన వచ్చి ఉంటుందని నేను భావిస్తున్నాను. మహాకావ్యశీర్షిక కూడా ఆ నాటకశీర్షికను పోలి ఉండటం యాదృచ్ఛికం కాదు.

డా॥ ఎం. వీరప్ప మొయిలిగారు రచించిన "యాజ్ఞసేనీ శ్రీకేశ పరిక్రమణం" ("సిరిముడి పరిక్రమణ") అనే నూతన భారత మహాకావ్య వైశిష్ట్యాన్ని గురించి, కావ్యాంతంలో, "మహాకావ్య మంథనం" అనే పేరుతో, మైసూరు నగరానికి చెందిన గొప్ప సాహిత్యవేత్త మరియు పరిశోధకుడు అయిన డా॥ కబ్బినాలె వసంత భరద్వాజగారు సర్వసమగ్రంగా (సుమారు 50 పుటలలో) విశ్లేషించారు. దీనిని చదివిన పాఠకులకు ఈ మహాకావ్యంయొక్క గొప్పతనం చక్కగా విశదమవుతుంది. నేను మళ్ళీ ఈ కావ్య విశేషాలను చెప్పడం ప్రారంభిస్తే, అది చర్విత చర్వణం అవుతుంది కాబట్టి వదిలివేస్తున్నాను.

మొయిలిగారు రచించిన "సిరిముడి పరిక్రమణ" అనే కన్నడ మహాకావ్యాన్ని నా ప్రియశిష్యులు రామలక్షణుల వంటి కుశలవుల వంటి, కృష్ణార్జునుల వంటి, నకుల సహదేవులవంటి "శాస్త్రి ద్వయం" – అంటే డా॥ జోస్యుల సదానందశాస్త్రి, ప్రొ॥ ఆర్. శేషశాస్త్రి ఎంతో ప్రతిభావంతంగా, సర్వసమగ్రంగా, మూలవిధేయంగా, అదే ఖండగతి ఛందస్సులో (5 + 5 + 5 + 5 = 20 మాత్రలొక పాదంగా) సరళ సుందరంగా, సర్వసుబోధకంగా అనువదించారు. అలాగే పీఠికా భాగాలను మా 'శ్రీరస' సభ్యురాలు, నా శిష్యురాలు, కన్నడాంధ్ర కవయిత్రి శ్రీమతి రోహిణీ సత్యకూడా ఎంతో చక్కగా అనువదించింది. ఈ ముగ్గురు అనువాదకులకూ నా అనంతమైన ఆశీస్సులు.... ఈ అనువాదానికి తన సహాయ సహకారాలు అందించిన మిత్రులు డా॥ అ.రా.మిత్రగారికి నా కృతజ్ఞతలు.

పూర్వం డా॥ మొయిలిగారు రచించిన "శ్రీరామాయణ మహాన్వేషణం" మహా కావ్యానువాద సమితిలో నేను 'సమీక్షకుడు'గా ఉన్నాను. ఇప్పుడు ఈ "సిరిముడి పరిక్రమణ" మహాకావ్యానువాద సమితికి నేను 'సంపాదకుడు'గా ఉన్నాను. ఈ విధంగా మొయిలిగారి ఈ రెండు మహాకావ్యానువాదాలలో పాలు పంచుకొనినందులకు నాకు మిక్కిలి సంతోషంగా ఉంది. మహాభారతాన్ని ద్రౌపదిపాత్ర ద్వారా ఎంతో ప్రతిభావంతంగాను, నిత్యనూతన సంశోభితంగాను, ఆధునిక స్త్రీ విముక్తినుద్దేశించిన 'స్త్రీవాద భారతం'గాను పునర్నిర్మించిన మాన్యమిత్రులు డా॥ ఎం. వీరప్పమొయిలి గారిని మనసారా అభినందిస్తున్నాను.

మి



ఆచార్య తంగిరాల
వెంకట సుబ్బారావు
బెంగుళూరు.
ఫోన్ : 099454 22742.

# మణిపురి నృత్యాలు పుట్టుక - వికాసం

*- ఎం. చంద్రసింగ్ పండిట్ అచౌబా*

మణిపురి నృత్యంపై ఈ రెండు వ్యాసాలను మాకు అందజేసినవారు **మిసిమి** పాఠక మిత్రులు శ్రీ పతివాడ సూర్యనారాయణ.ఇందులో ఒక వ్యాసంలోనున్న విషయాలు మరొకదానిలో లేకపోవటంతో రెండిటినీ ప్రచురిస్తున్నాం. సహృదయులైన పాఠకులు వాటిని సమన్వయం చేసుకొని అర్థం చేసుకొంటారని ఆశిస్తున్నాం. కళలపై వచ్చే ఏ వ్యాసమూ సమగ్రం కాదు.

సం॥

మణిపురి నృత్యానికి సుసంపన్నమైన పూర్వచరిత్ర ఉంది. సృష్టి స్థితి లయకారకుడైన గురుసిబా యొక్క సంకల్ప రూపమే ఈ నృత్యమనీ వివరించే ప్రాచీన రచనలు అనేకం ఉన్నాయి.

సృష్టికర్త ఆదేశాలపై తొమ్మండుగురు దేవయువకులకు పృథివిని సృష్టించే బాధ్యత అప్పగించబడినదనీ, ఈ యువకులు విశేష భారయుతమైన పృథ్విని లయబద్ధమైన నడకతో తెచ్చి ఏడుగురు దేవకన్యలకు అప్పగించారనీ మణిపురి గ్రంథాలలో పేర్కొనబడిన సృష్టిసిద్ధాంతాన్ని బట్టి వెల్లడౌతుంది. కన్యలకు సహజమైన లజ్జను వ్యక్తంచేస్తూ ఈ దేవకన్యలు ఈ భారాన్ని స్వీకరించారు. ఈ స్వీకరణ సందర్భంలో వారి నడకలో ఒకవిధమైన 'లయ' వ్యక్తమైనది. నృత్యాన్ని మణిపూరి భాషలో 'చుకాయ్' అంటారు. ఆ తరువాత ఈ పదం భ్రష్టరూపమై 'జగాయ్'గా మారిపోయినది. 'చు' అంటే ముఖాన్ని ముందుకు చాపటం. 'కాయ్' అంటే ప్రత్యక్ష స్పర్శను తప్పించుకొనటానికై చుట్టు తిరిగి వెళ్లటం. ఈ క్రియ సూచకమైన కదలికలకే చుకాయ్ (నృత్యం) అన్న పేరు వచ్చింది. చు అన్న పదం పురుషుల నృత్యానికి, కాయ్ అన్న పదం స్త్రీల నృత్యానికి సూచకాలుగా రూపొందాయి. ఈ నృత్యంలో అంగ విన్యాసాలను సూచించే రీతిని 'తెంగో' అంటారు. ఈ రీతిలో కూడా తొమ్మిది రకాలు ఉన్నాయి. అకాప్ తెంగో, లైఫాల్ తెంగో, అచాయ తెంగో, నాంగ్ ఫల్ తెంగో, లైకక్ తెంగో, లైనెట్ తెంగో, అతల్ తెంగో లాల్కన్ తెంగో అఖం తెంగో అన్న పదాలు ఈ విన్యాసాలలోని ఒక్కరీతిని సూచిస్తూ ఉంటాయి.

క్రీస్తుపూర్వం 500 ప్రాంతంలో మణిపూర్‌ను పరిపాలించిన ముపా అపన్ బా కాలంలో ఈ నృత్యం బాగా అభివృద్ధి చెందింది. క్రీస్తుపూర్వం 300 సంవత్సరం ప్రాంతంలో మణిపూర్‌ను పాలించిన ఖాబా లై రెన్‌కాయ్ ఒక ప్రత్యేక నృత్యరూపాన్ని రూపొందించి దానికి పంథోయ్‌బీ జగాయ్ అని నామకరణం చేశాడు.

**క్రీ.పూ. 200 ప్రాంతం** : ఈ కాలంలో వీణవంటి వాద్యసాధనం ఒకటి వ్యాప్తిలోనికి వచ్చింది. శంఖాన్ని సంగీత బద్ధంగా, నృత్యానికి అనుగుణంగా పూరించే పద్ధతి కూడా వ్యాప్తిలోనికి వచ్చింది.

గాన్బా రాజుకాలంలో అంతవరకు ఉన్న లై మారెన్



జగాయ్, పంథోయిబి జగాయ్ అన్న నృత్యరీతులకు తోడు 3వ పద్ధతి నృత్యం ఒకటి రూపొందింది. లైహరాబ నృత్యం మరింత పరిపుష్టిని పొంది సమగ్రతను సంతరించుకొంది. వివిధ దృక్కోణాలలో విశ్వసృష్టిని వ్యక్తీకరించటం, ఈ సృష్టి క్రియకు కారకులైనవారు అనుభవించే అనుభూతులను వ్యక్తీకరించటం ఈ లైహరాబ నృత్యంలోని ప్రత్యేకత. నివాస గృహ నిర్మాణం, కొండచరియలు, ప్రత్తి మొక్కలను నాటటం మొదలైన నిత్య నైమిత్తిక జీవితంలోని క్రియాకలాపాలను కూడా ఈ నృత్య విశేషం సమగ్రంగా వ్యక్తీకరిస్తుంది. సృష్టి క్రియలో నిమగ్నులైన దేవతల చర్యలను మానవుడు ఆరాధించినపుడు వారు సంతుష్టులవుతారన్న భావమే ఈ నృత్యవిధానానికి మూలం. ఇది ఒక విధంగా దేవతారాధనను సూచిస్తుంది.

(క్రీస్తు తర్వాత 53 నుంచి 153 వరకు) నంగడా రాజుకాలంలో మణిపురీ నృత్యం స్వదేశావధులను దాటి చైనాలో అడుగుపెట్టి అచ్చటివారి ప్రశంసలను చూరగొన్నది. మణిపురీ నృత్యవ్యాప్తికి ఈ రాజు ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేశాడు. వీటిలో సంగీతం, వాద్యసాధనాలు తబలాలు, సంగీత శాస్త్ర గ్రంథాల రచన, శంఖాలతో గీతాలను వాయించటం మొదలైన వేర్వేరు అంశాలకు వేర్వేరు విభాగాలు ఉండేవి.

154 నుంచి 467 వరకు వున్న ఈ కాలంలో మణిపురీ నృత్యాల స్థాయి విశేషంగా మెరుగుపడింది. చైనా ప్రభువు కోరికపై మణిపురి రాజు 784 సంవత్సరంలో మణిపూరీ నాట్యం సంగీతం మొదలైనవాటిని బోధించటానికై శిక్షకులను చైనాకు పంపాడు. చైనా రాజధానిలో ఈ సంగీత ప్రదర్శనలను ఇచ్చిన ఈ మణిపూరి కళాకారుల బృందం 18 రకాల వాద్య సాధనాలను ఉపయోగించింది. 1302 వ సంవత్సరంలో తంగ్బీ లంతబా అనే రాజు మణిపూరును పరిపాలించేవాడు. ఈ కాలంలో మణిపూరీ నృత్యం ప్రశంశనీయంగా అభివృద్ధిని సాధించుకొనగలిగినది. ఖంబా తాయిబీ అనేవారు ప్రదర్శించిన నృత్యాలు అద్భుతమైన విజయాన్ని సాధించి నేటికీ సజీవంగా ప్రజల ప్రశంసలను అందుకుంటూ సుస్థిరమైనవి.

తదుపరి కాలంలో మణిపూరును పరిపాలించిన కియంబా కాలంలో మణిపూరీ నాట్యంలోని సంగీత భాగం కూడా చాలా అభివృద్ధి చెందింది. మద్దెలా వాయించటంలో శిక్షణ ఇవ్వటానికై బర్మాలోని పాంగ్ ప్రాంతం రాజు ఆస్థానానికి ఒక శిక్షకుని పంపటం జరిగింది. పెరె సింగా అనే సన్నాయివంటి వాద్య సాధనాన్ని వాయించటంలో శిక్షణ ఇవ్వటానికై మణిపూర్‌కు పాంగ్ ప్రాంతం నుంచి ఒక శిక్షకుని రప్పించే ఏర్పాటు కూడా జరిగింది. కేవలం మహావిష్ణువు ఆరాధనకై 1469లో కియంబారాజు గాయకులను పాటగాళ్లను ప్రత్యేకంగా పోషించారు. చైనాను జయించిన మణిపూర్ రాజు ఖగెంబ కాలంలో మణిపూరీ నృత్యాలు, ప్రత్యేకించి లైహరబా అన్న నృత్యవిధానం, విశేష వ్యాప్తిని, అభివృద్ధిని సాధించగలిగాయి. ఆనాటినుంచి మణిపూర్‌లోని ప్రతి గ్రామంలోను ప్రతి ఏటా ఈ లైహరబానృత్య ప్రదర్శనం సుస్థిరమైన సంప్రదాయంగా పరిణమించింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+June+2017**

* * *